

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 24 | జనవరి | 2026 ◆ పేజీలు : 7

# ఓటు హక్కు వజ్రాయుధం

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్ జనవరి 24: ప్రజా జ్యోతి** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా, అలాగే తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో

మిగతా 2 లో...



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 23: ప్రజా జ్యోతి** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ కావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల, జనన–మరణ ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు స్కాలర్షిప్‌ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో

మిగతా 2 లో...

# 9 మంది మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిలో ఐదుగురు మహిళలు ,నలుగురు పురుషులు
- లొంగిపోయిన మావోయిస్టులపై 47 లక్షల రివార్డ్





**చర్ల, జనవరి 23: (ప్రజా జ్యోతి ):** చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ ధమ్తారి జిల్లాలో నక్సల్ నిర్మూలన ప్రచారంలో భాగంగా శుక్రవారం తొమ్మిది మంది చురుకైన, నక్సలైట్లు ఇన్స్పెక్టర్ జనరల్ అమ్రేష్ మిశ్రా ధమ్తారి ఎస్పీ సూరజ్ సింగ్ పరిహార్ ముందు ఒకే సారి లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఐదుగురు మహిళలు , నలుగురు పురుష నక్సలైట్లు ఉన్నారు. వీరందరూ నగరి, మెయిన్‌పూర్, గోబ్రా ప్రాంతాలతో సహా సీతానది ప్రాంతంలో చాలా కాలంగా చురుకుగా ఉన్నారు అనేక సంఘటనలలో పాల్గొన్నారు. లొంగిపోయిన నక్సలైట్లు నిషేధిత ఒడిశా

మిగతా 2 లో...

# కిన్నెరసాని లో ఘనంగా ఐటిడిఏ ఉద్యోగ ఉపాధ్యాయుల క్రీడ పోటీలు ప్రారంభం

- క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి
- ఐ టి డి ఏ పి ఓ రాహుల్



**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 23: ప్రజా జ్యోతి** పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని గ్రామంలో గల కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ పాఠశాల ఆవరణలో ఐటిడిఏ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు నిర్వహించే క్రీడా పోటీలను భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ శుక్రవారం ప్రారంభించారు, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ అధ్యక్షతన

మిగతా 2 లో...

## ఓటు హక్కు వజ్రాయుధం

(మొదటి పేజీ తరువాయి...)

కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి , ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి



(మొదటి పేజీ తరువాయి...)

మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో, కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు, అవసరమైన పత్రాలు, విధానాలు, గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు, సవరణ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టి జి టి ఎస్ కృష్ణ మూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసానిలో ఘనంగా ఐటిడిఏ ఉద్యోగ ఉపాధ్యాయుల క్రీడ పోటీలు ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి...)

జరిగిన ఈ కార్యక్రమంలో పిఓ రాహుల్ మాట్లాడుతూ గిరిజన విద్యాభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి గణనీయమని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు తమ యొక్క విధి నిర్వహణలో సతమతమవుతూ నిత్యం గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ.... మానసిక శారీరక శారీరక ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు ముఖ్యమని గమనించి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలసి సొలసి ఉన్న ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, అంతేగాక శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండడానికి ఈ క్రీడలు దోహద పడతాయని అన్నారు. ఐటిడిఎ పిఓ గా బాధ్యతలు చేపట్టిన నుండి గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నోరకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని, అందుకు నిదర్శనం.. ఉద్యోగులను ఉత్సాపరచడం లక్ష్యంగా ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ ఎన్ విజయలక్ష్మి , భద్రాద్రి ,ఖమ్మం ఏసిఎంఓ లు రాములు, కె.రమేష్, ఇల్లందు వైరా ఖమ్మం ఏటిడిఓలు, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, సహచర ఏ ఎస్ ఓ లు కె.వెంకట్ నారాయణ, ఎస్ నాగేశ్వరరావు, బి రాంబాబు, స్థానిక పాఠశాల హెచ్ఎం యన్ చంద్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూనెం నరసింహారావు,ఎల్ రవి, విజయ లక్ష్మి,బి నామ, నాగమణి, శారద , వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బాల సుబ్రహ్మణ్యం,శ్రీనగేష్,ఎం వెంకటేశ్వర్లు,సున్నం రామారావు,బి మోతిలాల్,పద్దం రాంబాబు, బి .హరికృష్ణ,కల్తి వెంకటేశ్వర్లు,శిరోమణి, నాగమణిలు హెచ్ డబ్ల్యూ ఓ కబీర్,రాంబాబు,నాగరాజు,కృష్ణవేణి తార తదితరులు పాల్గొన్నారు

# 9 మంది మావోయిస్టుల లొంగుబాటు





(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్ర కమిటీలోని ధమ్తారి-గరియాబంద్-నువాపాడ డివిజన్‌తో సంబంధం కలిగి ఉన్నారు . డి వి సి ఎం , ఏ సి ఎం , ఎస్ డి కె ఏరియా కమిటీ కమాండర్ డిప్యూటీ కమాండర్‌తో సహా సంస్థలో ముఖ్యమైన పదవులను నిర్వహించారు. లొంగిపోయిన నక్సలైట్లపై 47లక్షల రివార్డును ప్రకటించారు. లొంగిపోయే సమయంలో నక్సలైట్లు భద్రతా దళాలకు పెద్ద మొత్తంలో ఆయుధాలు సామగ్రిని కూడా అందజేశారు.లొంగిపోయిన నక్సలైట్స్ లో 8 లక్షల రివార్డుతో డీవీసీఎం సీతానది ఏరియా కమిటీ కార్యదర్శి జ్యోతి అలియాస్ జైని అలియాస్ రేఖ,ఉష అలియాస్ బాలమ్మ డి వి సి ఏం టెక్నికల్ (డి యెన్ జి ), రూ. 8 లక్షల రివార్డు,రామదాస్ మార్కం అలియాస్ ఆయతా అలియాస్ హిమాన్షు, మాజీ గోబ్రా అలోస్ కమాండర్ / ప్రస్తుత నగరి ఏ సి ఏం , 5 లక్షల రివార్డు,రోనీ అలియాస్ ఉమా సీతానది ఏరియా కమిటీ కమాండర్, రూ. 5 లక్షల రివార్డు,నిరంజన్ అలియాస్ పొడియ సినపాలి ఎస్ సి ఏం టెక్నికల్ (డి జి యెన్ ) 5 లక్షల రివార్డ్, సింధు అలియాస్ సోమ్డి ఏ సి ఏం , 5 లక్షల రివార్డు, రీనా అలియాస్ చిరో ఏ సి ఏం సినపాలి ఏరియా కమిటీ/ఎల్ జి ఎస్ 5 లక్షల రివార్డు,అమిలా అలియాస్ సన్నీ ఏ సి ఏం /మెయిన్‌పూర్ ఎల్ జి ఎస్ 5 లక్షల రివార్డు,లక్ష్మి పూనమ్ అలియాస్ ఆర్తి ఉష బాడీ గార్డ్ పై లక్ష రూపాయల రివార్డుతో లొంగిపోయారు .లొంగిపోయిన నక్సలైట్లు తమ ఆయుధాలను అప్పగించారు వాటిలో ఇన్సాస్ రైఫిల్ – రెండు ,ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ – రెండు ,కార్బైన్ – ఒకటి , స్టేఫ్ గన్ – ఒకటి ,మొత్తం రౌండ్లు – 67 మ్యాగజైన్‌లు – 11,వాకీ-టాకీ (రేడియో సెట్ ) – ఒకటి ,ఇతర రోజువారీ వినియోగ వస్తువులను అధికారులకు అప్పగించారు. ధమ్తారి పోలీసులు, డి ఆర్ జి , రాష్ట్ర పోలీసు దళం , సి ఆర్ పీ ఎఫ్ నిర్వహించిన నిరంతర నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలతో పాటు, పెరుగుతున్న ఒత్తిడి ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానంతో ప్రభావితమైన ఈ నక్సలైట్లు హింస మార్గాన్ని వదిలివేయాలని నిర్ణయించుకున్నారు అని పోలీసులు పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు, లొంగిపోయిన నక్సలైట్లకు విజ్ఞప్తి చేయడం పౌర కార్యాచరణ కార్యక్రమాల ద్వారా మారుమూల నక్సల్ ప్రభావిత గ్రామాలకు సందేశాలను వ్యాప్తి చేయడం కొనసాగించారు అని యువతను నిమగ్నం చేయడానికి క్రీడా పోటీలు కూడా నిర్వహించబడ్డాయి అని ఇది సానుకూల ప్రభావాన్ని చూపింది అని అధికారులు భావిస్తున్నారు . ప్రభుత్వం అందించిన పునరావాస సౌకర్యాలు గతంలో లొంగిపోయిన సహచరుల సురక్షితమైన సంతోషకరమైన జీవితం నుండి ప్రేరణ పొంది వారు జన జీవన స్రవంతిలోకి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారని లొంగిపోయిన నక్సలైట్లు తెలిపారు. నగరి ఏరియా కమిటీ, సీతానది ఏరియా కమిటీ, మెయిన్‌పూర్ ఎల్ జి ఎస్, గోబ్రా ఎల్ ఓ ఎస్ ఈ క్రియాశీల నక్సలైట్ల లొంగుబాటులో ధమ్తారి పోలీసులు, డి ఆర్ జి , రాష్ట్ర దళాలు కేంద్ర భద్రతా దళాల ఉమ్మడి చర్య వ్యూహం ముఖ్యమైన పాత్ర పోషించాయి. జిల్లాను నక్సల్ రహితంగా మార్చే ప్రచారం కొనసాగుతుందని ఐజి అమ్రేష్ మిశ్రా అన్నారు. మిగిలిన మావోయిస్టులను కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేసారు .

## వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహణ

♦ న్యూ ఆక్స్ఫర్డ్ స్కూల్‌లో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు





**అన్నపురెడ్డిపల్లి, జనవరి 23, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల న్యూ ఆక్స్ఫర్డ్ స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా దేవత సరస్వతి దేవి అమ్మవారికి పాలాభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నపిల్లలతో అక్షరాలు రాయించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యే భవిష్యత్తుకు పునాది అని, క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. వసంత పంచమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం పిల్లలకు ఆధ్యాత్మికంతో పాటు విద్యా విలువలను కూడా తెలియజేసిందని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో న్యూ ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ విజయభాస్కర్, మేనేజ్‌మెంట్ సభ్యురాలు కళావతి పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయ బృందం మొత్తం కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ విజయవంతంగా నిర్వహించారు. పిల్లల ఆనందం, ఉత్సాహం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఏఐ జెఏ సీటిఓ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోరాటాన్ని జయప్రదం చేయండి

♦ ఎస్ టి ఎఫ్ ఐ టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పిలుపు




**పాల్వంచ: జనవరి 23: ప్రజా జ్యోతి** ఏఐజెఏ సీటిఓ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ పోరాటాన్ని విజయవంతం చేయాలని ఎస్ టి ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ,టీఎస్ యుటిఎఫ్ జాతీయ అధ్యక్షులు చావా రవి పిలుపునిచ్చారు, శుక్రవారం పాల్వంచలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలని, 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా ఓటు హక్కు కల్పించాలని, ప్రస్తుతం ఉన్న పాఠశాలలను మూసివేత, విలీన నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని, నేషనల్ పెన్షన్ స్కీమ్ , యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ (ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన దశల వారి పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 5న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. యుటిఎఫ్ నాయకులు ఎస్.కె యాకూబ్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ట్రైబల్ వెల్ఫేర్ సబ్ కమిటీ కన్వీనర్ టి.బాలు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి. జి నాగేశ్వరరావు, పాల్వంచ మండల బాధ్యులు, జి హరి సింగ్, ఎం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఏ నరసింహారావు, ఎం మల్లికార్జున రావు ,ఇంద్రసేనారెడ్డి, పాల్వంచ మండల ఆఫీస్ బేరర్ లు ఎం రాజులు, అంబ్రికా జాదవ్, సత్య శ్రీ, యశోద, గురుకులాల బాధ్యులు సంక్రాంతి రవికుమార్, ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు సమ్మయ్య, ఎన్ శ్రీను, పాత పాల్వంచ ప్రధానోపాధ్యాయులు ఏ.పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె పలు అభివృద్ధి కార్యక్రమాలు

- రూ.31 లక్షల ఎంఈఓ ఆఫీస్ ప్రారంభం
- పాఠశాల సైన్స్ ల్యాబ్, కళాశాల కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన
- రైతులకు పనిముట్ల పంపిణీ.. సంక్షేమ పథకాల చెక్కుల అందజేత





**అన్నపురెడ్డిపల్లి, జనవరి 23, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రూ.31 లక్షల వ్యయంతో నిర్మించిన ఎంఈఓ ఆఫీస్‌ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో పాటు అన్నపురెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లాకావత్ లక్ష్మి కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం అక్కడే ఉపాధ్యాయులతో సుమారు పది నిమిషాల పాటు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం, ప్రోత్సాహం ఎప్పటికప్పుడు అందుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయులు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.15 లక్షలతో నిర్మించబోయే సైన్స్ ల్యాబ్‌కు శంకుస్థాపన చేశారు. ఎస్సీ కాలనీలో రూ.11 లక్షల 30 వేల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో రూ.30 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రూ.8 లక్షల 20 వేల విలువైన వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. అదే రైతు వేదికలో రూ.4 లక్షల 30 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, శివాలయం చైర్మన్ మల్లెల నరసింహారావు, మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్ కుమార్, ఎంపీడీవో మహాలక్ష్మి, మండల తాసిల్దార్ ప్రతాప్, ఎస్సై విజయసింహారెడ్డి పాల్గొన్నారు. అలాగే అన్నపురెడ్డిపల్లి ఉప సర్పంచ్ మారగాని అశోక్, మండల యువజన అధ్యక్షుడు వేముల నరేష్, జిల్లా నాయకుడు పరసా వెంకట్, వేముల రమణ, భీముడు, చల్లపుల్లయ్య, ఏవో అనూష, ఉపాధ్యాయ బృందాలు, స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జానంపేట క్లస్టర్లో సీఎం కప్ క్రీడలు ప్రారంభం





**పినపాక,జనవరి 23(ప్రజాజ్యోతి ):** పినపాక మండలం జానంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. జానంపేట గ్రామపంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పల్లెల నుంచి పట్టణ స్థాయి వరకు క్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సీఎం కప్ క్రీడలను యువత సద్వినియోగం చేసుకొని గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గం మీదుగా జిల్లా స్థాయి వరకు ప్రతిభ చూపాలని తెలిపారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు ఇవి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జానంపేట ప్రజల ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఈ బయ్యారం పీడీ బి. వీరన్న, జానంపేట వార్డు సభ్యులు పొనుగోటి చందర్ రావు, కంబ్బాకు రమేష్, వాసం కుమార్, రిపోర్టర్ పినపాక అత్తి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దందర నరేష్, గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## బ్రిలియంట్ లో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు



**బూర్గంపహాడ్, జనవరి 23,(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్, స్వర్ణకుమారి దంపతులు వసంత పంచమిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారికి వేదపండితులతో పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అక్షరాభ్యాసాలు నిర్వహించగా సారపాక పరిసర ప్రాంతాల నుంచి 200 మందికి పైగా హాజరవ్వగా 36 మంది దంపతులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. సరస్వతి పుట్టినరోజున తమ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని బీఎన్ఆర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

- -పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్




**బూర్గంపహాడ్,జనవరి 23 (ప్రజా జ్యోతి ):** ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని...రోడ్డు నిబంధనలు వాహనదారులు తుచ తప్పకుండా పాటించాలని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సారపాక ఐటీసీ పీఎస్పీడీ లారీ యార్డు ఆవరణలో ఎస్సై మేడా ప్రసాద్ అధ్యక్షతన అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎస్పీ సతీష్‌కుమార్ భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్యతో కలిసి మాట్లాడారు. జాతీయ రోడ్డుభద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అన్నిపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని, ఎవరైనా రోడ్డు ప్రమాదానికి గురైతే సామాజిక బాధ్యతగా 108కి ఫోన్ చేయడంతో పాటు 100కు సమాచారం అందించి అవసరమైతే గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లేలా చూడాలన్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చామంటే మనకు ఒక కుటుంబం ఉందని జాగ్రత్త పడుతూ వాహనం నడపాలని గుర్తుచేశారు. వాహనం నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను వాహనదారులకు వివరించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్సైలు మేడా ప్రసాద్, నాగభిక్షం, దేవ్ సింగ్, సర్పంచ్ కిషోర్నాయక్, ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, కార్యదర్శి కంది మహేష్, వాహనదారులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

- నేతాజీ యువజన సంఘం సేవలు అభినందనీయం : డాక్టర్ సోమరాజు దొర



**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 23 :ప్రజా జ్యోతి** స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 130 జయంతి వేడుకలను పాల్వంచ నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా యువజన సంఘం వ్యవస్థాపకులు ఎస్ జె కె అహ్మద్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు ,పంపిణీ చేశారు , ముందుగా సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు ,ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ సోమరాజు దొర మాట్లాడుతూ ప్రజా సేవ కోసం స్థాపించిన నేతాజీ యువజన సంఘం సేవలు అభినందనీయమని, నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా రోగులకు పాలు పండ్లు రొట్టెల పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. నేతాజీ యువజన సంఘం తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆయన కోరారు. యువత నేతాజీ యువజన సంఘం సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ నామ బుచ్చయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండల రావు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు బుడగం నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు భార్గవ్ సాయి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, పాకాలపాటి కళా పీఠం అధ్యక్షుడు రోశయ్య చౌదరి, న్యూ పాల్వంచ మెగా ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ ఖాసిం,నేతాజీ యువజన సంఘం సభ్యులు ఎండి అబ్దుల్ రజాక్, జె.స్టాలిన్, జారే బిక్షం, ఓం ప్రకాష్, ముగిది శ్రీరామ్, మీసాల సత్యం, ఎండి ఆసిఫ్, ఎరువ శ్రీనివాసరావు, శనగ రామచంద్రరావు, ఎండి యూసుఫ్, పి.ప్రసాద్, ఎం.సంతోష్, చిట్టి, రామచందర్ నాయక్, , మస్నా శ్రీనివాసరావు, సాదత్ అలీ,రామినాయుడు, గద్దర్ బాషా, భూక్య శంకర్, శ్రీపాద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ టీఎస్ 2026 డైరీ ఆవిష్కరణ



**భద్రాచలం ,జనవరి 23,ప్రజాజ్యోతి :** పీఆ ర్‌టీయూ–టీఎస 2026 డైరీని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌరవ రాహుల్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ–టీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి. నరసయ్య, ప్రధాన కార్యదర్శి చ. ప్రభాకర్‌రావు, రాష్ట్ర సహాయ అధ్యక్షులు కె. దశం బాబు, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, వై. శ్రీనివాసరావు, మంగయ్య, టి.వి. సురేష్‌బాబు, సైదులు, జిల్లా సహాయ అధ్యక్షులు బి. భాస్కర్, మోహన్, డి. శ్రీనివాసరావు, టి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ డైరీ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో పాటు, సంఘ కార్యకలాపాల నిర్వహణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

## ఐఈడి పేలి గ్రామస్తునికి గాయాలు



**చర్ల, జనవరి 23:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో అడవిలో నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐఈడీ పేలి ఒక గ్రామస్తుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఉసుర్ బ్లాక్‌లోని ఇల్మిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకపల్లి అడవిలో గురువారం మధ్యాహ్నం మున్నీ మోడియం (30 సంవత్సరాలు) కుమారుడు రాజు మోడియం కలప సేకరించడానికి అడవికి వెళ్ళాడు . అతను భూమిలో అమర్చిన ప్రెజర్ ఐ ఈ డి పై కాలు వేయడంతో ఐ ఈ డి పేలి ఆ పేలుడులో రాజు కుడి కాలు తీవ్రంగా గాయపడింది.సంఘటన తరువాత అతనితో పాటు వచ్చిన గ్రామస్తులు గాయపడిన రాజును వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అక్కడ ప్రథమ చికిత్స అందించిన తర్వాత అతని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం అతను జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే భద్రతా దళాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు అమర్చిన ఐఈడి బాంబు దాడికి అమాయక గ్రామస్తులు గాయపడటంతో ఆ ప్రాంతం భయాందోళనలకు గురైంది.

## వసంత పంచమి ప్రత్యేకత పూజలు



**చర్ల, జనవరి 23: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం ఆయిల్ బంక్ ఏరియాలోని మారుతీ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో వసంత పంచమి సరస్వతీ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శుక్రవారం వసంత పంచమి సరస్వతి దేవి జన్మదినం కావున అది కూడా శుక్రవారం వచ్చినందున ఈ విశిష్టమైన రోజు లక్ష్మీదేవికి ,సరస్వతీ దేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఎవరైతే భక్తులు తమ పిల్లల చేత సరస్వతీదేవి పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లయితే వారి విద్యతోపాటు జ్ఞానాన్ని కూడా పెంపొందించుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలోకి భక్తులు తమ పిల్లలతో చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి,పిల్లలచే అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి దేవి ,లక్ష్మీదేవిల కరుణాకటాక్షాలను పిల్లలు వారి తల్లిదండ్రులు పొందారు .ఈ కార్యక్రమంలో మండలంలోని భక్తులు, విద్యార్థులు, కాలేజీ పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీలో వసంత పంచమి కార్యక్రమం



**చర్ల, జనవరి 23:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో శుక్రవారం వసంత పంచమి సందర్భగా ఆంజనేయపురం సెక్టర్ లోని జంగాలపల్లి అంగన్వాడి కేంద్రంలో రెండు సంవత్సరాల నుండి మూడున్నర సంవత్సరాల పిల్లలకు చర్ల సిడిపివో చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం ను అంగరంగ వైభవంగా తేగడ శివాలయం పంతులు భాను ప్రకాష్ చేతుల మీదుగా తల్లిదండ్రుల అంగన్వాడి టీచర్ ల సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి చర్ల సిడిపిఓ చైతన్య , సెక్టార్ సూపర్వైజర్ స్వరూప రాణి, అంగన్వాడీ టీచర్లు పద్మ , ధర్మాదేవి ,లక్ష్మీ ,విజయలక్ష్మి నరసమ్మ, లలిత ,హేమలత ,ఈశ్వరి చంద్రకళ , పెద్దమి డిసిలేరు, చిన్నమిడిసిలేరు, బి కొత్తూరు , నాయకుల కొత్తూరు తిమ్మిరి గూడెం ఆంజనేయపురం, జంగాలపల్లి , గీసరెల్లి గ్రామాల నుండి పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

♦ **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 23: ప్రజా జ్యోతి** ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, మసీదు ఆవరణల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి పరి శుభ్రంగా ఉంచాలని పంచాయతీ రాజ్ , మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా త్రాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు, నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మసీదు పరిధిలోని లైన్‌మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉండేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు, వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు కలగకుండా దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో, సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం పాల్వంచ ,ఇల్లందు, మణుగూరు, మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవల్లో ఉత్తమ ప్రతిభ

♦ **దమ్మపేట అధార్ సెంటర్ సేవలకు జిల్లా స్థాయి గుర్తింపు... కలెక్టర్ ప్రశంసలు**

**దమ్మపేట,జనవరి.23(ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో, మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన ఆధార్ సూపర్‌వైజర్ బెల్లంకొండ రామారావు, ఆధార్ ఆపరేటర్ దుర్గ ఉత్తమ సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరాలంటే మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదాయ, కుల, నివాస, జనన–మరణ ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని సూచించారు.అలాగే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ నమోదు–సవరణ సేవల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు.ప్రభుత్వ–ప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.









# మహాత్మ జ్యోతిబాపూలే బాలుర కళాశాలలో ఘనంగా రెండో వార్షికోత్సవ వేడుకలు

- డీసీఓ బ్యూలా రాణి, ఆర్సీఓ సిహెచ్. రాంబాబు హాజరు






**అన్నపురెడ్డిపల్లి, జనవరి 23, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర కళాశాలలో రెండో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి సి ఓ బ్యూలా రాణి భద్రాద్రి కొత్తగూడెం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా సిహెచ్. రాంబాబు ఆర్సీఓ (ఖమ్మం) హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించేలా నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి ఉపసర్పంచ్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్.కె బురాన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఇచ్చే మార్గదర్శకాన్ని పాటిస్తే మంచి ఫలితాలు సాధ్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి ముందుకు సాగాలని అన్నారు. ఇలాంటి వార్షికోత్సవ కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా డాన్సులు, పాటలు, నాటికలు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ మిత్రులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల చురుకైన పాల్గొనడంతో రెండో వార్షికోత్సవ వేడుకలు అత్యంత విజయవంతంగా ముగిశాయి.

## శివాలయంలో భజన మందిర నిర్మాణానికి భూమిపూజ



**ములకలపల్లి, జనవరి 23, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని శివాలయంలో నూతనంగా నిర్మించనున్న భజన మందిరానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నరాటి ప్రసాద్‌తో పాటు బండి కొమరయ్య, శనగపాటి సీతారాములు, కోదుమూరు వీర గోపాల్, నర్సింహా రావులు పాల్గొనగా, అర్చకులు ముకుందల సత్యనారాయణ శాస్త్రి, సురేష్ శర్మ, మెహన్ శాస్త్రిలు సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ భజన మందిరం నిర్మాణంతో గ్రామంలో భక్తి కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని, భక్తులకు సౌకర్యాలు పెరుగుతాయని తెలిపారు.

## ప్రహరీ గోడ కోసం విద్యార్థుల వినతి



**ములకలపల్లి, జనవరి 23, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని పొగళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని కోరుతూ నెహ్రూ బాలసభ సభ్యులు శుక్రవారం పొగళ్ళపల్లి సర్పంచి మడకం రవికి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లు వినియోగానికి అనువుగా లేవని, అలాగే ప్రహరీ గోడ లేకపోవడంతో ఆకతాయిలు పాఠశాల ఆవరణను అపరిశుభ్రం చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పొలాలకు వెళ్లే ట్రాక్టర్లు పాఠశాల ఆవరణ గుండా వెళ్లడం వల్ల ఆటస్థలం ధ్వంసం అవుతోందని తెలిపారు. అలాగే వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం పాఠశాల గ్రౌండ్ మధ్యలో ఉండడంతో క్రీడలు ఆడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ మడకం రవి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా నారా లోకేశ జన్మదిన వేడుకలు

**టేకులపల్లి,జనవరి23,ప్రజాజ్యోతి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు టేకులపల్లిలో శుక్రవారం తెదేపా మండల అధ్యక్షులు గుడిపూడి మోహన్ రావు,లోకేష్ యువ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అభిమానులతో కలిసి 10 కేజీల భారీ కేకును కట్ చేశారు అందరికీ కేకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. టపాసులు బాణాసంచా కాల్చి జై లోకేష్ జై టిడిపి అంటూ కేరింతల కొడుతూ ఆనందోత్సాహాలతో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలతో టేకులపల్లి సెంటర్ సందడి నెలకొంది.భారీగా అభిమానులు ఈ వేడుకలకు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో గుడిపూడి కృష్ణయ్య,కూచిపూడి నాగయ్య,ఏపూరి సీతయ్య, గజ్జల రామ్ శేఖర్,బొగ్గారపు అజయ్,సామినేని సతీష్, నంబూరి అనిల్, రాయల రాజేష్,మూడ్ కుమార్, తోటకూరి జయంత్, రాయల ప్రశాంత్,నెల్లూరి శ్రీనివాస్,కాగితాల వెంకట రమణాచారి,నల్లమోతు నరేష్ చౌదరి,బి.చందు,మూడ్ కృష్ణ,బోడ హిమ సాయి, తోటకూరి సతీష్, కందుల సందీప్, వట్టం నాగేందర్, జోగా సాయి, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**కొత్తగూడెం సింగరేణి, జనవరి 23 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను హైదరాబాద్ సోమాజిగూడ లో ఉన్న కార్మిక శాఖ మినిస్టర్ వివేక వెంకట్ స్వామి క్యాంప్ ఆఫీసులో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు భారత రాజ్యాంగంలో ఎన్నో హక్కులను పొందుపరిచినరని ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేయాలని కోరారు. సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ను చూసి చాలా బాగుందండి మెచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ సెంట్రల్ కమిటీ ఎంవి రావు, ట్రెజరర్ సెంటర్ కమిటీ జిమ్మిడి మల్లేష్, భూపాల్ పల్లి వైస్ ప్రెసిడెంట్ చక్రపాణి, బ్రాంచ్ సెక్రెటరీ భూపాల్ పల్లి ఏరియా మండల శ్రీనివాస్, కొత్తగూడెం బ్రాంచ్ కమిటీ చెరిపెల్లి నాగరాజు, మొగిలి పాక రవి కొత్తగూడెం బ్రాంచ్ కమిటీ సభ్యులు, తోటరవికుమార్ కార్పొరేటర్ బ్రాంచ్ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సరస్వతిదేవి పూజా కార్యక్రమాలు, అక్షరాభ్యాసాలు

**టేకులపల్లి,జనవరి23,ప్రజాజ్యోతి:** టేకులపల్లి గ్రామంలో గల శ్రీభవాని శంకర స్వామి సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన సరస్వతి దేవి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శిశు మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం





**ములకలపల్లి, జనవరి 23, ప్రజాజ్యోతి:** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులను అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాఠశాలకు తీసుకువచ్చి ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. సురేష్ అయ్యగారి ఆధ్వర్యంలో సరస్వతి హోమాన్ని నిష్టగా నిర్వహించి, అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు నరసింహారావు, కార్యదర్శి తాండ్ర ప్రభాకర్ రావు, కోశాధికారి గాడి తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు పువ్వాల శ్రీనివాస్, పాఠశాల ప్రధానాచార్యులు మడకం కమల కుమారి, ఆచార్య బృందం సభ్యులు కళ్యాణి, శ్రేయ, అంజలి, సంధ్య, కృష్ణకుమారి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ములకలపల్లి, జనవరి 23, ప్రజాజ్యోతి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌గారి 43వ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల పరిధిలోని జగన్నాథపురం ప్రధాన కూడలిలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నారా లోకేష్ రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమళ్ళ దుర్గాప్రసాద్, బజ్జూరి వెంకటేశ్వరావు, తోట పవన్, కనకం వెంకటేశ్వర్లు, కిసరి శీను, లగడపాటి భాస్కర్, మధు, సుమన్, బట్టు శంకర్, కంటే రామకృష్ణ, కందుకూరి వెంకటేశ్వర్లు, కంటే శేషు, కనకం ముత్తయ్య, పలగాని వినయ్, జంపాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్





**చర్ల, జనవరి 23:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మీటింగ్ కి అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైయ్యారు .ఈ సందర్భగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యన్. నరేందర్ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో గల మౌలిక వసతులు, విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు, పాఠ్యాంశాల బోధనా తీరు, ప్రాయోగిక ల్యాబ్ లు, పోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేయుటకు శిక్షణ ఇచ్చే విధానము వంటి వాటి గురించి వివరించారు. రాబోయే వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు . అదేవిధంగా రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విద్యార్థులను చేర్పించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తల్లిదండ్రులను, పుర ప్రముఖులను , ప్రజా ప్రతినిధులను కోరారు. కళాశాలలో గతం లో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులను సన్మానించి వారిచే వారి విలువైన సూచనలను విద్యార్థులకు అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల లో చేరిన ప్రతి ఒక్క విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉండేలా వారిని తీర్చిదిద్దుతామని వాగ్దానం చేసారు . ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యానికేతన్ లో వసంత పంచమి వేడుక





**చర్ల, జనవరి 23:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా తేగడ శ్రీ సరస్వతి విద్యానికేతన్ యాజమాన్యం స్కూలు ప్రాంగణంలోనే విద్యార్థులకు జ్ఞానం, విద్యాభివృద్ధి, ఉన్నత చదువులకు శ్రీ సరస్వతీ దేవి సంపూర్ణ అనుగ్రహార్థం, సరస్వతి దేవి ప్రీత్యర్థం సరస్వతి పూజ సరస్వతి దేవి హోమం విద్యార్థిని విద్యార్థులచే స్వయంగా నిర్వహింప చేశారు. ఈ వసంత పంచమి శ్రీ పంచమి అని ఈరోజునే సరస్వతి దేవి జన్మించారని, ఈ రోజున విద్యార్థిని విద్యార్థులు సరస్వతి దేవిని జ్ఞానం, ఉన్నత విద్యల కొరకు పూజించాలని శ్రీపంచమిని విద్యారంభ దినమని, వాగ్దేవిని ఆరాధించి, అక్షరాభ్యాసం చేయాలని బ్రహ్మవైవర్త పురాణం తెలియజేస్తుంది అని, శాంతమూర్తియైన సరస్వతీ దేవి ఒకచేత వీణ, మరోచేత పుస్తకం, జపమాల, అభయ ముద్రలను ధరించి ఉంటుంది అని ఈ రూపం విద్య, జ్ఞాన, బుద్ధులకు ప్రతీక అని ఆమె కరుణతోనే విద్యాప్రాప్తి, జ్ఞానప్రాప్తి దక్కుతుందని సంస్థ డైరెక్టర్ లిఖిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు రాజేశ్వరి, అరుణ, చంద్రకళ ,శ్రావణి, పూజ, పాఠశాల సిబ్బంది అమీనా సాంబ శివ రావు పాల్గొన్నారు.

# పాల్వంచ వాసి ప్రపంచ వేదికపై గర్జన

♦ దావోస్ (స్విట్జర్లాండ్) లో డాక్టర్ మధుసూదన్ రెడ్డి సరికొత్త చరిత్ర






VILIN BIO MED INC

**పాల్వంచ :కొత్తగూడెం కలెక్టరేట్ :జనవరి 23: ప్రజా జ్యోతి** తెలంగాణలోని మారుమూల ప్రాంతమైన పాల్వంచలో ఒక సాధారణ ఉపాధ్యాయునిగా, విద్యావేత్తగా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఒక వ్యక్తి, నేడు ప్రపంచ ఆర్థిక వేదిక పై దేశం గర్వించేలా అద్భుతాలు సృష్టిస్తున్నారు. విలిన్ బయో మెడ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ య దమకంటి మధుసూదన్ రెడ్డి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 56వ ప్రపంచ ఆర్థిక సదస్సులో దాదాపు రూ. 2,200 కోట్ల భారీ పెట్టుబడుల ఒప్పందాలతో అందరి దృష్టిని ఆకర్షించారు.

### ›› కేఎల్ఆర్ విద్య సంస్థల నుంచి దావోస్ వరకు

డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్థానం పాల్వంచలోని స్థానిక కేఎల్ఆర్ విద్యా సంస్థల నుంచి ప్రారంభమైంది. తన మామ దివంగత డాక్టర్ కాటిరెడ్డి లక్ష్మారెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఆ సంస్థల సెక్రటరీగా ఆయన ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారు. ఇంత రికార్డు సృష్టించిన మధుసూదన్ రెడ్డి తన మాటలలో",,,,,పాల్వంచలోని ఆ మట్టిలో నేర్చుకున్న క్రమశిక్షణ,కార్యదక్షతే నేడు తనను ఈ స్థాయికి చేర్చాయని మధుసూదన్ రెడ్డి గర్వంగా ఉందని అంటుంటారు, "పాల్వంచలో కేఎల్ఆర్ సంస్థల సెక్రటరీగా తాను నేర్చుకున్న పాఠాలే నేడు దావోస్‌లోని ఈ గ్లోబల్ బోర్డ్‌రూమ్‌లలో నిర్ణయాలు తీసుకోవడానికి నాకు ధైర్యాన్ని ఇచ్చాయి" అని డాక్టర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

### ›› మహారాష్ట్రలో రూ. 2,100 కోట్ల 'ఫార్మా సిటీ'

స్విట్జర్లాండ్‌కు చెందిన 'స్కా గ్రూప్ ఏజీ' ద్వారా మహారాష్ట్ర ప్రభుత్వంతో డాక్టర్ రెడ్డి చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నారు.

నాసిక్‌లో ఇంటిగ్రేటెడ్ ఫార్మా సిటీ: రూ. 2,100 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో ఎఫ్డిఐ భారీ ఫార్మా హబ్‌ను నిర్మిస్తున్నారు.

### ›› ఉపాధి:

ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 4,850 మందికి ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

### ›› కీలక పాత్ర:

ఈ భారీ ప్రాజెక్టులో విలిన్ బయో మెడ్ లిమిటెడ్ ప్రధాన భాగస్వామిగా వ్యవహరించనుంది. కేరళలో రూ. 100 కోట్ల మెడికల్ హబ్

మెడికల్ డివైజ్ తయారీ రంగంలో కేరళ ప్రభుత్వంతో డాక్టర్ రెడ్డి రూ. 100 కోట్ల ఒప్పందం చేసుకున్నారు. దీని ద్వారా మరో 200 మందికి ఉపాధి లభించనుంది. కేరళ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. రాజీవ్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

### ›› ఖతార్ ప్రభుత్వంతో చర్చలు

అంతర్జాతీయ విస్తరణలో భాగంగా ఖతార్ దేశానికి చెందిన పెట్టుబడిదారులతో కూడా డాక్టర్ రెడ్డి చర్చలు జరిపారు. విలిన్ బయో మెడ్ సంస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు. పాల్వంచ గడ్డపై ఒక సామాన్య నేపథ్యం నుంచి మొదలై, నేడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వంటి అగ్రనేతల సమక్షంలో భారీ ఒప్పందాలు కుదుర్చుకునే స్థాయికి ఎదిగిన డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్థానం తెలుగు వారందరికీ స్ఫూర్తిదాయకం అని చెప్పవచ్చు

## గణతంత్ర వేడుకల కోసం సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు





**కొత్తగూడెం సింగరేణి, జనవరి 23 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో సోమవారం నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపిక చేసేందుకు శుక్రవారమున కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ నందు ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన విధ్యార్ధిని విధ్యార్ధులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్ ) బి.శివకేశవ రావు డివై.పిఎంలు కే.శివ కుమార్, కే.సునిల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, సేవా కొ–ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ , స్కౌంట్స్ & గైడ్స్ మరియు వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన విధ్యార్ధినీ, విధ్యార్ధులు పాల్గొన్నారు

## ఆధార్ సేవల్లో చేతన మీసేవ కేంద్రానికి జిల్లా స్థాయి గుర్తింపు

♦ ఉత్తమ సేవలకు భూక్యా రంజిత్ నాయక్‌కు కలెక్టర్ ప్రశంసలు



**భద్రాచలం, జనవరి 23 ,ప్రజాజ్యోతి :** ప్రజలకు ఆధార్ సేవలను సమర్ధవంతంగా అందిస్తూ విశేష ప్రతిభ కనబరిచిన చేతన మీసేవ కేంద్రానికి జిల్లా స్థాయిలో గుర్తింపు లభించింది. మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా ప్రజలకు విస్తృత సేవలు అందించినందుకు భద్రాచలం పట్టణానికి చెందిన చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రశంసించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో, ఉత్తమ సేవలందించిన మీసేవ నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా రంజిత్ నాయక్‌కు ప్రత్యేకంగా ప్రశంసాపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో చేరడంలో మీసేవ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఆదాయ, కుల, నివాస ధృవీకరణ పత్రాలు, జనన–మరణ నమోదు, ఆధార్ నమోదు మరియు సవరణ వంటి సేవలను వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్‌ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల దరఖాస్తుల స్వీకరణలో మీసేవ కేంద్రాలు ప్రజలకు తొలి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. మెగా ఆధార్ క్యాంపుల ద్వారా వేలాది మందికి సేవలు అందించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇదే సేవా భావనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మీసేవ నిర్వాహకులను కోరారు. ప్రభుత్వం–ప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు మరింత తోడ్పడాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు

# ఐదు గ్రామ పంచాయతీల సంగతేమిటి?

- కేంద్రం, ఏపీ ప్రభుత్వాలతో సీఎం చర్చించాలి : సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**భద్రాచలం, జనవరి 23 ,ప్రజాజ్యోతి :** భద్రాచలం రామాలయ అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం స్వాగతించదగినదేనని, అయితే భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీల పరిస్థితి ఏమిటని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి సర్క్యూట్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు కేవలం హామీలకే పరిమితం కాకుండా, తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని, పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపడం ద్వారా భద్రాచలం పట్టణ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు భద్రాచలం పట్టణ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, గోదావరి కరకట్టను ఎత్తుపెంచి ఇరువైపులా విస్తరించేందుకు తగిన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్‌బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, పి. సంతోష్‌కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, యు. జ్యోతి, అజయ్‌కుమార్, జీవనజ్యోతి, డి. కనకశ్రీ, ఎస్. ఉపేంద్ర, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కళాశాలలో పేరెంట్స్ టీచర్ మీటింగ్



**టేకులపల్లి,జనవరి23,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సులోచన రాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పురోభివృద్ధి కోసం ఎంతో చిత్తశుద్ధి కలిగి ఉందని ఇందులో భాగంగానే ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య కళాశాలల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. ఇందులో భాగంగా ప్రతి తరగతి గదిలో ఐఎఫ్పి, ఐడిబి పానెల్ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటి ద్వారా డైరెక్ట్ గా విద్యార్థుల కొరకు నీట్, ఎంసెట్ విద్యా బోధన జరుగుతుందని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్ ఆదేశానుసారం ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణ కలిగించడానికి, కళాశాలలో చదివి ఉన్నత విద్య అవకాశాలను పొందిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించి వారిని వారి తల్లిదండ్రులను సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మూడ్ సరిత, కళాశాల ప్రిన్సిపాల్ సులోచన రాణి, అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ అలీ,శ్రీనివాసరావు, శంకర్రావు, యాకుబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్,బాబురావు, నాగేశ్వరరావు, సంజీవ రెడ్డి, సాంబయ్య,సుధా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి



**అశ్వాపురం జనవరి 23,ప్రజా జ్యోతి దినపత్రిక** వివిధ రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద జాతర సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ఈనెల 27 నుంచి 31న జరగబోయే జాతరకు కొన్ని లక్షల మంది మేడారంకు తరలి వస్తారు. నలుమూలల నుంచి భక్తులు రద్దీ పెరగడంతో అశ్వాపురం ప్రధాన రహదారి గుండా ప్రయాణిస్తూ ఉంటారు దీనితో ప్రధాన రహదారి రద్దీగా మారింది కనుక రోడ్డు దాటేటప్పుడు పిల్లలు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని అలానే చిన్నపిల్లలకి టూ వీలర్లు ఇవ్వకూడదని మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలియజేశారు.

## ఐటీడీఏ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ



**భద్రాచలం, జనవరి 23 ,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రతి ఓటరు ఆ విలువను గుర్తించి తన అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల గిరిజన యువత ఓటరుగా నమోదు చేసుకునేలా, అలాగే తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకునేలా గిరిజన ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ప్రజలను ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏవో సున్నం రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పీవీటీజీ అధికారి గన్యా, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎంజీసీసీ సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, ఆర్ఓఎఫ్ఆర్ డీటీ లక్ష్మీనారాయణ, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణతో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు సర్వం సిద్ధం





**ఇల్లందు, జనవరి 23, ప్రజాజ్యోతి:** మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ ఇల్లందు డిపో నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం బస్టాండ్ పరిసరాల్లో జెసీబితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం జిల్లా మేనేజర్ ఏ. సరి రామ్ ఆదేశాల మేరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకోని ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25న ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులమీదుగా మేడారం జాతర బస్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సోమవారం నుండి పూర్తిస్థాయిలో అన్ని బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఖమ్మం నూతన బస్టాండ్ నుంచి ఇల్లందు, గుండాల మీదుగా మేడారానికి 10 ప్రత్యేక బస్సులు, అలాగే ఇల్లందు నుంచి గుండాల మీదుగా మేడారానికి 31 బస్సులను నడుపుతున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రయాణికులు, ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా అంటువ్యాధుల నివారణ కోసం శానిటైజేషన్ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను డిపో మేనేజర్ శివప్రసాద్ కోరారు. అవసరాన్ని బట్టి బస్సుల సంఖ్యను మరింత పెంచేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. అదేవిదంగా ఖమ్మం నుంచి వయా ఇల్లందు, గుండాల మీదుగా మేడారం వరకు పెద్దలకు రూ. 360, ఇల్లందు నుంచి గుండాల మీదుగా మేడారం వరకు పెద్దలకు రూ. 270 అమ్మవార్ల గద్దెలకు దగ్గరలోకి వెళ్లేలా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.